


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 31 జూలై 2025 6 పేజీలు




### విద్యార్థుల వినతిపై
# తక్షణమే స్పందించిన కలెక్టర్

**- టీ.సీలు ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని ఫిర్యాదు**

**- అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్లి టీ.సీలు ఇప్పించిన జిల్లా పాలనాధికారి**

**- కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని బాధిత విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు కలెక్టర్ తానే స్వయంగా ప్రైవేట్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు టీ.సీలు ఇప్పించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో కలెక్టర్ వాహనాన్ని గమనించిన బాధిత విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కమ్మర్పల్లిలోని శ్రీ భాషిత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన తాము, ఫీజు భారం భరించే స్థోమత లేక ఈ ఏడాది స్థానికంగా గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్‌లో చేరడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే టీ.సీ కోసం గడిచిన పక్షం రోజుల నుండి ప్రైవేట్ కాలేజీ చుట్టూ తిరుగుతున్నా, తమకు టీ.సీ ఇవ్వడం లేదని (మిగతా 2లో)



### వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని
# భర్తపై హత్యాయత్నం చేయించిన భార్య

**- నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

**సూర్య, నాగిరెడ్డి పేట్/ఎల్లారెడ్డి**

వివాహేతర సంబంధానికి తన భర్త అడ్డువస్తున్నాడని తన ప్రియుడు జాన్సన్‌తో కలిసి భర్తను హత్య చేసేందుకు కుట్ర పన్ని, హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన భార్యతో పాటు మరో నలుగురు నింది తులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆయన బుధవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను (మిగతా 2లో)






### సైబర్ వారియర్స్‌కి సైబర్ క్రైమ్ నియంత్రణపై
# అవగాహన నిర్వహించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమాండ్ కంట్రోల్ హాల్ యందు సైబర్ వారియర్స్‌కి సైబర్ నేరాల మీద వాటి నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ వారియర్స్‌ని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరం. అందుకే నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాం. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ: “సైబర్ నేరాలు నిరోధించేందుకు ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి. ఫిషింగ్, (మిగతా 2లో)




# బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలు

**- బీసీలకు అన్యాయం చేసిన పార్టీ బి ఆర్ ఎస్**

**- 30 లక్షలతో సొసైటీ గోదాం నిర్మాణానికి భూమి పూజా చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కలిసి పనిచేశాయని, అందుకే టిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని, బిజెపి, బిఆర్ఎస్ తోడు దొంగలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి విమర్శించారు. ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో రామడుగు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 30 లక్షల నిధులతో గోదాం నిర్మాణానికి నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై , ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, తెలంగాణలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రెండు తోడు దొంగలని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత.. నేడు బీసీ నిదానం ఎత్తుకుంటే ఎవరూ నమ్మే (మిగతా 2లో)



# మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

**సూర్య - బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండలాలో పలు ప్రారంభోత్సవాలకు మంత్రి అనసూయ విచ్చేస్తుందని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారులు, (మిగతా 2లో)



# సైబర్ వారియర్స్ కి సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహన నిర్వహించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజి తరువాయి)

వేరియంట్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా మోసాలు వంటి నూతన పద్ధతులపై అప్రమత్తంగా ఉండాలి. ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు తక్షణమే న్యాయం కల్పించాలి. అంతేకాక, కమిషనర్ సూచించినవి:

- సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలి.
- ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలి.
- ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
- 1930, https://www.cybercrime.gov.in నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి.

సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చు. అందుకే పోలీస్ సిబ్బంది నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలి అని కమిషనర్ గారు అన్నారు. ఇప్పటి వరకు నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో తేది: 1-1-2024 నుండి తేది : 29-7-2025 వరకు మొత్తం 759 సైబర్ క్రైమ్ కేసులు నమోదు కాగా రూ: 3,27,12,397-84 రూపాయలు కోర్ట్ ల ద్వారా సంబంధిత భాధితులకు డబ్బులు రిఫ%శీ%డ్ చేయడం జరిగింది. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేటటువంటి సైబర్ వారియర్స్ అందరికీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారి " టీ షర్ట్స్ " అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై. వెంకటేశ్వరరావు, డిఎస్పీ సైబర్ క్రైమ్ పిఎస్ , మహమ్మద్ ముఖిద్ పాషా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ , ఎం ప్రవళిక సబ్ ఇన్స్పెక్టర్ , శ్రీనివాస్ , శ్రీరామ్ , సురేష్ , నాగభూషణం , నరేష్ , ప్రవీణ్ , రాఘవేంద్ర, సుమలత , శృతి , రమ్య , సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త పై హత్యాయత్నం చేయించిన భార్య

(మొదటి పేజి తరువాయి)

వెల్లడించారు. మండలంలోని చిన్న ఆత్మాకూర్ గ్రామానికి చెందిన పల్లె సంపూర్ణ 35 తన వివాహేతర సంబంధానికి తన భర్త పల్లె రవి అడ్డుగా ఉన్నాడని, అడ్డు తొలగించుకోవాలని అందుకుగాను ఒక లక్ష రూపాయల సుపారి ఇయ్యాలని ప్రియుడు జాన్సన్ తో కలిసి కుట్ర పన్నిందని తెలిపారు. అందుకు జాన్సన్ అదే గ్రామానికి చెందిన నవీన్, తాండూరు గ్రామానికి చెందిన చాకలి రాజు, మైనర్ బాలుడు తో కలిసి హత్య చేసేందుకు కుట్రపన్నారని తెలిపారు.పథకం ప్రకారం నిందితురాలి భర్త రవికి డబ్బులు అప్పుగా ఇప్పిస్తామని చెప్పి ఎల్లారెడ్డి మండలం పెద్దారెడ్డి గ్రామ శివారులో గల డంపింగ్ యార్డ్ వద్దకు పల్లె రవి ని తీసుకువచ్చారన్నారు.అక్కడ మద్యం సేవించే సమయంలో జాన్సన్, చాకలి రాజు కలిసి సుత్తితో రవి తలపై దాడి చేయగా తీవ్రంగా గాయపడినప్పటికి వారి నుండి తప్పించుకొని రవి ఆత్మకూర్ గేటు సమీపంలో గల ఫామ్ హౌస్ వైపు పరిగెత్తాడని. అయినా నిందితులు దాడి చేసేందుకు వెంబడించడంతో రవి ఫామ్ హౌస్ లోకి పరిగెత్తి తన ప్రాణాలు రక్షించుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కాగా హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు సంపూర్ణ , జాన్సన్ , చాకలి రాజు, నవీన్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టుఆయన తెలిపారు. ఈ కేసులో నిందితుడైన మైనర్ బాలుడిని బాల నేరస్తుల గృహానికి తరలించినట్టు తెలిపారు. నిందితుల వద్ద నుంచి మూడు మొబైల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నట్టు ఆయన తెలిపారు. ఈ కేసును అతి త్వరగా ఛేదించిన నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గాడ్ ను ,పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించినట్టు డిఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్, ఎచ్ సీ మనోహర్ రావు, పీసీ లు సందీప్, గంగారాం, అన్వరీ లు ఉన్నారు.

# -పెద్దమ్మ ఆలయాన్ని ఉన్నచోటే ప్రభుత్వం నిర్మాణం చేయాలి

### - నిర్మాణం చేయని పక్షంలో కలెక్టర్ల ముట్టడి చేపడతాం

### - బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**

హైదరాబాద్ బంజారాహిల్స్ లో పెద్దమ్మ గుడిని కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల పై పక్షపాత ధోరణి ఎంతుందో తెలుస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు.ఆయన బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన పత్రిక సమావేశంలో మాట్లాడారు. బఫర్ జోన్ లో ఉన్న ఎంఐఎం పార్టీ ఫాతిమా కలశాలను హైడ్రా కూల్చకుండా ఈ రేవంత్ రెడ్డి సర్కార్ అడ్డుకుంటే మరి ఈరోజు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పెద్దమాలయాన్ని కూల్చడం హేయమైనా చర్యని అన్నారు.కాలేజీలో పిల్లల భవిష్యత్తు ఇబ్బంది అవుతుందని కాలేజీకి కూల్చడం మానేసినప్పుడు పెద్దమాలయం కూల్చడం ఎంతవరకు సమంజసం అని దుయ్య బట్టారు. రాబోయే ప్రతి ఎలక్షన్ లో హిందువులంతా ఓట్లు వేసే ముందు ఆలోచించి వేయాలని అన్నారు.పెద్దమ్మ ఆలయం ఉన్నచోటనే ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హిందూ బంధువులతో పెద్దమ్మ కులదైవంగా భవించి ముదిరాజ్ లతో భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ల ముట్టడి కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మహారాజుల మురళి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిక్షాని దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్రచారి,బిజెపి నాయకులు ఆకుల విష్ణువర్ధన్,రజినీకాంత్,కోల అల్లూరి,అనిల్ కుమార్,బల్లు గణేష్,మంగలి రవి,సున్నం రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ట్రిప్ ట్రాక్‌పై విద్యుత్ సిబ్బందికి అవగాహన

### - డి ఈ విజయ సారథి

**సూర్య ఎల్లారెడ్డి**

విధి నిర్వహణలో జాగ్ర్తతలు పాటిస్తూ విద్యుత్ ప్రమాదాల బారిన పడ కుండా క్షేత్రస్థాయిలో నియంత్రణ ఉపకరణాలు వాడాలని విద్యుత్ శాఖ డి ఈ విజయ సారథి సిబ్బందికి సూచించారు. బుధవారం ఎల్లారెడ్డి సబ్ స్టేషన్ ఆవరణలో జరిగిన విద్యుత్ భద్రత ( ట్రిప్ టాక్) లో భాగంగా విద్యుత్ ఉద్యోగులకు సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు గ్లౌజులు వాడాలని, ఆర్టిజన్, జేఎల్ఎమ్, ఎల్ఎమ్‌లు ఫీజ్ ఆఫ్ కాల్ చేసేటప్పుడు హెల్మెట్ వాడాలని, అర్తింగ్ రాడ్‌తో పోల్‌పై విద్యుత్‌ను డిస్చార్జ్ చేసి పనులు చేస్తే విద్యుత్ ప్రమాదాలను అరికట్టవచ్చునన్నారు. ఉప విద్యుత్ కేంద్రంలో ఆపరేటర్లు ఎల్‌సీ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎల్‌సీ నంబర్లు తీసుకొని ఫీడర్ పేర్లు సరిగ్గా తెలుసుకొని ఎల్‌సీలు తీసుకోవాలని సూచించారు. 11 కేవీ లూజ్ లైన్లు ఉన్న ప్రాంతాలను గుర్తించి తమ దృష్టికి తీసుకువచ్చి సరి చేసుకోవాలని, ప్రమాదాల బారిన పడకుండా గ్లోజ్స్ లు హెల్మెట్ ,వాడాలని సూచించారు చూడాలని కోరారు. ఇదీవరకు పంపిణీ చేసిన సామగ్రిని సిబ్బంది వాడడం లేదని, ఉపకరణాలను వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో. విద్యుత్ ఏ డి ఏ, నాగేంద్రప్రసాద్, విద్యుత్ ఏఈ వెంకటస్వామి ,లైన్మెన్ శశికాంత్ రెడ్డి,, కాశీరాం, రాజేశ్వర్ ,సిబ్బంది అరుణ్, ప్రేమ్ కుమార్, పాల్గొన్నారు

# విద్యుత్తు షాక్ తో గేదే మృతి

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండలం తగ్గెల్లి గ్రామనికి చెందిన రైతు ఓంకార్ కు చెందిన గేదే గ్రామంలో విద్యుత్తు షాక్ తో మృతి చెందింది. మేతకు వెళ్లిన గేదేకు స్తంభం నుంచి వేలాడుతున్న విద్యుత్తు తీగ తగిలి అక్కడికక్కడే చనిపోయిందని గేదె యజమాని తెలిపారు. సుమారు రూ.లక్ష విలువైన గేదే మృతి చెందడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# విద్యార్థుల వినతిపై తక్షణమే స్పందించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

ఆవేదన వెలిబుచ్చారు. తాము అన్ని ఫీజులు చెల్లించామని, అయినా కూడా సుమారు 15 మంది విద్యార్థులకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో టీ.సీ అందించేందుకు ఈ రోజే (బుధవారం) చివరి గడువు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్ళి నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థులకు టీ.సీలు ఇవ్వకుండా పక్షం రోజుల నుండి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వారికి నచ్చిన కాలేజీలో చదివే స్వేచ్ఛ ఉందని, సెకండ్ ఇయర్ కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇప్పటికిప్పుడు టీ.సీలు ఇవ్వాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ప్రసాద్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీ.సీలు ఇప్పించి, ప్రభుత్వ కాలేజీలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చూపిన చొరవతో నిమిషాల వ్యవధిలో తమ సమస్య పరిష్కారం అయ్యిందని, ఫీజుల భారం పడకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా తమను ఆదుకున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. విద్యార్థుల వినతిపై కలెక్టర్ సత్వరమే స్పందించి, సమస్యను స్వయంగా దగ్గరుండి పరిష్కరించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

(మొదటి పేజి తరువాయి)

నాయకులతో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో వచ్చేనెల ఆగస్ట్ 4న చందూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం, మోస్రా మండల కేంద్రంలోని జనరల్ ఫంక్షన్ హాల్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అనసూయ (సీతక్క ) విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంత్రి కార్యక్రమం విజయవంతంగా జరిగేటట్లు నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇరు మండలాల సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలు

(మొదటి పేజి తరువాయి)

పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిందని, బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు ఇచ్చి పార్లమెంట్‌లో ఎంపీలు మాట మార్చారని విమర్శించారు. వైఎస్ బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇస్తే,గత ప్రభుత్వం బీసీలకు 27 శాతనికి తగ్గించరని అన్నారు.కాంగ్రెస్ ఆలోచన విధానాన్ని గమనించాలని అన్నారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని, 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌కార్డులతోపాటు అనేక పథకాలు అమలుచేస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనా విధానాన్ని ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ప్రభుత్వమని తెలిపారు. సన్నబియ్యం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3వేల కోట్ల భారం పడుతుందన్నారు. మోదీ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తుందని బీజేపీ వారు చెప్పుకుంటున్నారని, వారు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారని, అక్కడ ఎందుకు ఇవ్వలేదో కూడా చెప్పాలని పేర్కొన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ రాజేందర్, సొసైటీ డైరెక్టర్లు శంకర్, మైపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాల్ రాజ్, అమృత పూర్ గంగాధర్ డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచంద్ర గౌడ్, సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, గంగాధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మధు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# భోజన వసతులనుపరిశీలించిన విద్యార్థి సంఘాలు

**సూర్య- నసురుల్లాబాద్.**

బాన్సువాడ నియోజకవర్గం నసుర్లలాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశా లలోనీ మధ్యాహ్న భోజనవసతులను విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు (ఎస్ ) జిల్లా అధ్యక్షులు ఎన్.బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు .విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీ పడేది లేదన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో



చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించేటట్లుగా స్థానిక వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు .వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు రాకుండా విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పాఠశాలతో పాటు ఆవరణ, పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్య సిబ్బంది విద్యార్థుల ఆరోగ్యంపట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించరా దన్నారు. గిరిజన పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాలని ,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు . విద్యార్థులకు చదువుతోపాటు మానసిక క్రీడలను ప్రోత్సహించాలన్నారు. . ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సాయిబాబా, ప్రశాంత్, టిఎస్పి నాయకులు ఆదర్శ్ కుమార్, ప్రిన్సిపాల్ మాధవరావు, వసతి గృహాధికారిని రాధా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

**సూర్య మోర్తాడ్**



మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో గల వృద్ధుల సంఘం సభ్యులకు, ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు, బుధవారం పులిహోర అన్న ప్రసాద కార్యక్రమాన్ని లయ న్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ మాట్లాడారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బా బురావు పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లైన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలు అందిం స్తున్నట్లు తెలిపారు. అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించిన వృద్ధుల సంఘం తరపున లైన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు సంజీవ్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలకు చేరు వయ్యే కార్యక్ర మాలు చేపడుతూ, ప్రజల్లో మంచి ఆదరాభిమానాలు పొందడం సంతోషక రంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లైన్స్ రీజినల్ చైర్మన్ రాజన్న పాల్గొని అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా చైర్మన్ మామిడాల మనోహర్, ట్రెజరర్ నిమ్మ రాజన్న, క్లబ్ సభ్యులు లక్ష్మీనర్సయ్య, సామ శ్రీనివాస్, గడ్డం నర్సారెడ్డి, వాంకారి శ్రీనివాస్, ఎలాల భూమిరెడ్డి,లు పాల్గొన్నారు.



## ఘనంగా టీజీవీపి ఆవిర్భావ దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీవీపి మండల అధ్యక్షుడు భరత్ రాజ్ ఆధ్వర్యంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద టీజీవీపి జెండాను ఎగరవేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ టీజీవీపి ఆవిర్భవించిందన్నారు. ఈ 13 సంవత్సరాల కాలంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యా రంగ అభివృద్ధి కోసం, విద్యార్థి హక్కుల కోసం తిరుగులేని పోరాటం చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుందన్నారు. ప్రతి విద్యార్థి టీజీవీపిలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కార్తీక్,కళాశాల అధ్యక్షుడు విజయ్, ప్రణయ్, కళాశాల బాలికల అధ్యక్షురాలు శ్రీనిధి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## PRTU ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

**సూర్య పిట్లం**



గత 1985 సంవత్సరంలో స్పెషల్ టీచర్ గా ఉద్యోగం జీవితంలోకి ప్రవేశించి అంచలంచలుగా ఎదుగుతూ 40 సంవత్సరాల ఉద్యోగ జీవితం పూర్తి చేసుకుని ఈనెలలో ఉద్యోగ విరమణ పొందుతున్న N.శంకర్ పిట్లం ప్రాథమిక పాఠశాల LFL ప్రధానోపాధ్యాయులుకు PRTU TS పిట్లం మం డల శాఖ పక్షాన ముఖ్య అతిథులు PRTU TS కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు కుశాల్ సార్ గారి చేతుల మీదుగా PRTUTS పిట్లం మండల శాఖ అధ్యక్షులు పి బన్సీలాల్, ప్రధాన కార్యదర్శి, సి నారాయణ, పిట్లం మండల రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులచే ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కుశాల్ సార్ మాట్లాడుతూ శంకర్ సార్ గారి యొక్క సేవలు అమోఘమైనవని కొనియాడుతూ సుదీర్ఘమైన 40 సంవత్సరాల ఉద్యోగ జీవితం ఎలాంటి ఆటంకాలు లేకు ండా పూర్తి చేసుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజే యడం జరిగింది అలాగే ఉద్యోగ విరవనంతర జీవితం ఇటు విద్యార్థులకు మరియు సామాజిక సేవ సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని సేవలు చేసే భాగ్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో PRTU TS పిట్లం శాఖ అధ్యక్షులు పి బన్సీలాల్ ,ప్రధాన కార్యదర్శి సి నారాయణ గారితోపాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి సింగ్, మం డల నోడల్ అధికారి బి రమణా రావు, PRTU TS రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాణిక్ రావు, రవీందర్ జెట్టి , రాష్ట్ర ఉపాధ్య క్షులు కిష్ట య్య, బుజ్జయ్య, నగేష్, ప్రమోద్ కుమార్, మరియు మండల కార్యవర్గ సభ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపా ధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానానికి విరాళాల వెల్లువ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ అయ్య ప్ప సన్నిధానానికి భక్తులు విరాళా లను పెద్ద ఎత్తున అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పైడి స్వప్న నరేందర్ రెడ్డి 18 వేల రూపాయలు, మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన చింత రాజు ఐదు వేల ఒక వంద 18 రూపాయలు, బస్వాపూర్ గ్రామానికి చెందిన మణికంఠ ఫర్నిచర్ షాప్ యజమాన్యం 5 వేల రూ పాయలు, బస్వాపూర్ గ్రామానికి చెందిన గౌరిగారి సుధాకర్ రెడ్డి 5 వేల రూపాయల విరాళాన్ని అయ్యప్ప సన్నిధాన కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళా దాతలను అయ్యప్ప సన్నిధానం కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఎకరానికి 50 ఆయిల్ పామ్ మొక్కలు

**సూర్య పిట్లం**



పిట్లం మండలం కారేగాంలో ఆయిల్పామ్ సాగుపై ఉద్యానశాఖ అధికారి సుమన్ రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి 50 ఆయిల్ పామ్ మొక్కలు రాయితీపై అందిస్తామన్నారు. ఈ పంటతో పాటు, అంతర్ పంట సాగు చేసే రైతులకు నాలుగేళ్ల పాటు ఎకరానికి రూ.4,100 చొప్పున ప్రోత్సాహకం ఇస్తామన్నారు. ఆయిల్ పామ్కు 90% రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య- నసురుల్లాబాద్.**



నసురుల్లాబాద్ మండల లంబొప్పాన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కార్యకర్త శివరాం 20 రోజుల క్రితం గుండె పోటుకు గురై మృతి చెందారు. బుధవారం పార్టీ నాయకులు బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండ గా ఉంటామని ఆ కుటుంబానికి మనో ధైర్యం కల్పిం చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్య క్రమంలో నాయకులు తెకుర్లా సాయిలు, గంపల శంకర్, లక్ష్మణ్,అల్లం రాములు, మోసిన్, సాయిలు, బద్రి, దొంతి భాస్కర్, రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషణనర్ ను - నివేదిక కోలిన మానవ హక్కుల కమిషన్


**సూర్య - మోపాల్**

అకారణంగా తనపై దాడి చేసి, దూసించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఓ బాధితుడు హైదరాబాద్ లోని మానవ హక్కుల కమిషనకు ఏడాది క్రితం ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై వచ్చే నెల 9వ తేదీన నివేదిక పంపించాలని కమిషన్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను ఆదేశించింది. గత సంవత్సరం జెండాగాల్లికి చెందినఓ యువకుడిని పోలీసులు తీసుకెళుండగా అదే ప్రాంతానికి చెందిన నరేష్ ఎందుకు ఇలా చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించాడు. ఇంతలో ఓ పోలీస్ వెనుకనుంచి వచ్చి అతడిని కొట్టడమే కాకుండా అసభ్య పదజాలంతో తిట్టాడు. దీంతో బాధితుడు దయాల్ 100కు ఫిర్యాదు చేశాడు. ఇది మనసులో పెట్టుకున్న పోలీసులు ఓ కేసులో తనను ఏ -2గా చేర్చారని నరేష్ ఆరోపించారు. న్యాయం కోరుతూ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రాయించాడు.

## ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

### -టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు


**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రం లో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని బుధవారం టిడిపి పార్టీ మండల అధ్యక్షు డు భీమ్రావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తహసిల్దార్ సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమ్రావు మాట్లాడుతూ రెండు సంవత్సరా లుగా మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక మండల ప్రజలు ఇతర మండలాలకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు.మండల ప్రజల ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొని శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన తహసిల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్ శర్మ,నాయకులు కమ్మరి కృష్ణ,ఐలాపూర్, నాణ్య నాయక్ రాంపల్లి,బంగ్ల సాయిలు సురాయిపల్లి,బండారి వెంకట్ రెడ్డి, పోల్కంపేట్, అంజయ్య, తిరుమల కిషన్,లింగంపేట్,జగ్గయ్య నాయక్ బోనాల్ పాల్గొన్నారు.

## తిప్పాపూర్ లో భూభారతి దరఖాస్తుదారుల సర్వే

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకు న్న రైతుల సమస్యలపై మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యలను బుధవారం రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో దరఖాస్తుదారుల భూమి హద్దు లను సర్వే నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోసం సర్వే ను చేపట్టినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య మాట్లాడుతూ భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి భూ ముల వద్దకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారిని ప్రమీల, బీట్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# తేల్చుకుందాం రా !

**- బిజెపి నాయకుడి సవాల్ కు కాంగ్రెస్ నాయకుడు ప్రతి సవాల్**

**-చర్చకు నేను సిద్ధమంటున్న సంతోష్**



**సూర్య బాల్కొండ /ముప్కాల్**

ఈమధ్య రాష్ట్రంలో రాజకీయ నాయకులు సవాళ్లు ప్రతి సవాళ్లతో వేడెక్కిన సందర్భం మనందరికీ తెలిసిందే.అదే తరహాలో ముప్కాల్ మండల కేంద్రంలో బిజెపి వర్సెస్ కాంగ్రెస్ సవాళ్లు ప్రతి సవాళ్లతో అదే స్థాయిలో సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్నారు. దాంట్లో భాగంగ బిజెపి యువజన నాయకులు నాయకుడు సంతోష్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది .నాయకుడు సంతోష్ సోషల్ మీడియాలో సర్పంచ్ గా పనిచేసిన కాలంలో కొమ్ముల శ్రీనివాస్ పై గతంలో గ్రామపం చాయతీలో కోట్లాది రూపాయలు కొల్లగొట్టినట్లు పోస్టులు పెట్టడం అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లలో గుడి – బడికి ఇచ్చిన స్థలాలను అమ్ముకున్నట్లు ఆరోపణలు సంతోష్ చేయడం జరిగింది. దీంతో ముప్కల్ ల్లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది .బుధవారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కొమ్ముల శ్రీనివాస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి నాయకుడు కు సంతోష్ బహిరంగ సవాల్ విసిరారు. గురువారం గ్రామపంచాయతీ వద్ద 10 గంటలకు నేను వస్తాను నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్న తీసుకొని వచ్చి నిరూపించు లేదంటే ప్రజలందరి ముందు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . దీనికి ప్రతి బదులుగా సంతోష్ మాట్లాడుతూ తాను ఎవరినీ ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో బదనాం కార్యక్రమం చేపట్టలేదని అన్నారు.పూర్తి ఆధారాలతో తాను సిద్ధంగా ఉన్నానని తాను సైతం ప్రతి సవాల్ విసిరాడు. ఇద్దరి నాయకుల సవాల కారణంగా గురువారం ఏం జరుగుతుం దోనని అందరూ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

**సూర్య- నవీపేట్**



గ్రామస్థాయి నుంచి పార్టీని బలో పేతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ అన్నారు. బుధవారం మండలంలో గల నాగేపూర్, కోస్లి, యంచ, నందిగాం గ్రామాలలో శక్తి కేంద్ర పరిధిలోని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి బూత్ స్థాయి కమిటీలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చిం చి, కార్యకర్తల ఇంట్లో భోజనాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బూత్ స్థాయిలో నాయకులు కార్యకర్తలను సమ న్వయం చేసుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు అందరు సిద్ధంగా ఉండాలని, ఇంటింటికి వెళ్లి మోడీ చేస్తున్న అభివృద్ధితో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆదేశించారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్త ఇంట్లో భోజనం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, మండల కన్వీనర్ ఆనంద్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు సాయినాథ్, యోగేష్, ఔషన్న, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు సందీప్, సంతోష్, జీవన్, రవి పాల్గొన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాలతో పాటు మోకన్ పల్లిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌలిక సదుపా యాలు మరియు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించి, తాగునీటి వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు సమయపాలన పాటి ంచాలని, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లని విద్యార్థులకు కోరినారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యా ర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చూడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. నిలువ ఉంచిన కూరగాయలు బియ్యాన్ని పరిశీలి ంచి ఏరోజుకారోజు తాజావి నాణ్యమైనవి వినియోగించాలని ఆదేశించినట్టు తెలిపారు.. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఎంపీడీవో నాగనాథ్, ఉప తాహసిల్దార్ రంజిత్ కుమార్, పాఠశాలల ప్రత్యేక అధికారి కవిత, ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ కిషన్ రైతులకు పలు భద్రత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుందర్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లైన్మెన్లు మల్లేష్, కంచెట్టి, సంతోష్, ఏఎల్ఎం గణపతి రైతులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య బాల్కొండ**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ పర్యవేక్షించారు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, (ముప్కాల్ ,బాల్కొండ మండలాలకు చెందిన) గ్రంథాలయ నిర్వహణపై, మరియు ఉన్నత పాఠశాల తెలుగు( బాల్కొండ ముప్కాల్ మెండోరా, ఆర్మూర్, ఆలూర్ మండలాల చెంది(న సబ్జెక్టుపై ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు వేరువేరుగా శిక్షణ ఇచ్చారు ప్రాథమిక పాఠశాల స్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో గ్రంథాలయ వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ అనేది విద్యాపరమైన అభివృద్ధిలో ఒక భాగం. ఈ శిక్షణలో, ఉపాధ్యాయులు గ్రంథాలయాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం, విద్యార్థులకు పుస్తకాలను పరిచయం చేయడం, మరియు చదివే అలవాట్లను ప్రోత్సహించడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలియజేశారు దీని ద్వారా పాఠశాల విద్య నాణ్యత మెరుగుపడుతుందనీ ఆయన అన్నారు ఉన్నత పాఠశాల రిసోర్స్ పర్సన్స్ గా నాగుల రాజేందర్ గౌడ్, సెక్రెటరీగా శ్రీలక్ష్మి, డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాష్, ప్రాథమిక పాఠశాలలో సముదాయ సమావేశం కి జిల్లా సౌర్స్ పర్సన్స్ గా బోయడ నరసయ్య, మండల రిసోర్స్ పర్సన్స్ గా రాస రవి, నటరాజ్ వ్యవహరించారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, లబ్ధిదారులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ చెప్పారు. బుధవారం మండ లంలోని పెద్దమల్లారెడ్డి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ పను లను వేగవంతం చేయాలని, లబ్ధిదారు లకు ప్రతి సోమవారం బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగు తుందని వివరించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి లక్ష్మి ఉన్నారు

## ఏకరూప దుస్తుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ విద్యార్థులకు బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తువులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, ఎంపీడీవో బ్రహ్మానందం, మండల వైద్యాధికారి సత్యనారాయణ,ఐకేపీ ఏపీఎం అనిల్ కుమార్,ప్రత్యేక అధికారి స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య బాల్కొండ:**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని గీత భక్తజనా శ్రమంలో బుధవారం బాల్కొం డ లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా ఆశ్రమ భక్తులకు, ఆర్ డి పటేల్ బీడీ కంపెనీ కార్మికులకు, సిమెంట్ పైప్ పంపిణీ కార్మికులకు, సచివాలయ పారిశుధ్య కార్మికులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చాకులింగం, కార్యదర్శి జీవన్, బాల్కొండ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దినేష్ పటేల్, కోశాధికారి వంశీ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ రహీముద్దీన్, మధు సూదన్, సునీల్, సాయికుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ను పరామర్శించిన బాల్కొండ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మాజీ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కొమ్ముల తిరుమల్ రెడ్డిని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ లు బుధవారం పరామర్శించా రు. రెండు రోజుల క్రితం ఫుడ్ కమిషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మండలంలోని లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. తిరుమల్ రెడ్డి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల తిరుమల్ రెడ్డి కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు

## పోచారం లో అర్హులైన లబ్ధిదారులకు 73 రేషన్ కార్డులు పంపిణీ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని పోచారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే మదన్మోహ రావు నియోజవర్గ అభివృద్ధి దేహంగా పనిచేస్తూ పేదల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ కుమార్,నర్సాగౌడ్ ఉన్నారు.

## ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలోని నడిపి రోడ్డు దుబ్బ వ్యవసాయ క్షేత్రంలో గంజి గిరి రాజన్న, బానాజీ రాజేశ్వర్ లకు చెందిన 25 కెవి ,16 కెవి ట్రాన్స్ఫార్మర్లను గుర్తుతెలియని దుం డగులు మంగళవారం రాత్రి ధ్వంసం చేసి వాటిలోని ఆయిల్, రాగి తీగలను చోరీ చేశారు. రైతులు బుధవారం ఉదయం ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం అయినట్లు గమనించి విద్యుత్ శాఖ ఏఈ కిషన్ కు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏఈ కిషన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య మాక్లూర్**

మండలంలోని మాణిక్ భండర్ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 7140 రూపాయలు స్వాధీనం చేసుకొని అట్టి పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు

**- స్థానిక కొంపల్లి లోని శ్రీ చైతన్య పాఠశాల K 5 బ్రాంచ్ లో ఘనంగా జరిగిన "ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ" వేడుక**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి జరిగిన ఇన్వెస్టిట్యూర్ సెర్మని వేడుకలో భాగంగా కొంపల్లి-5 వ బ్రాంచ్ లో ఈ సంవత్సరం దిగ్విజయంగా విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించారు. కొంపల్లి జోన్ అసోసియేట్ ఏజీఎం శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకులను ఎన్నుకోవడం, వాళ్ళని ప్రశంసించడం, వారికి నాయకత్వ లక్షణాలను పెంపొందించడం చాలా గర్వకారణమని,అది కేవలం శ్రీ చైతన్య పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక మైలురాయిగా పనిచేస్తుందని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులను ప్రగతి పతంలో నడిపించేందుకు అనుగుణంగా



పాఠశాల స్థాయిలో వారి జీవితానికి దోహదపడే విధంగా, కృషి చేసే విధంగా ఉండాలని తెలియజేశారు. నాయకులుగా ఎన్నికైన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ మరియు హాస్టల్ ప్రిన్సిపల్ చందు ప్రగతి పథంలో నడిపిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తారని వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొంపల్లి జోన్ ఏజీఎం జివి రమణ రావు,అసోసియేట్ ఏజీఎం శ్రీనివాస రావు పాఠశాల, ప్రిన్సిపల్ సాయి కృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు,కొంపల్లి జోన్ అకడమిక్ కోఆర్డినేటర్ రవి,ప్రైమరీ జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ,డీన్ గోవింద్,వైస్ ప్రిన్సిపల్ మహేష్,ఐపిఎల్ ఇన్చార్జి సీతారాం,ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్, ఐకాన్ ఇన్చార్జి రాములు, సి బ్యాచ్ ఇంచార్జి బాలరాజు, ప్రైమరీ ఇన్చార్జ్ వాసవి,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయ, పాఠశాల ఏవో రాజేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మరియువిద్యార్థిని విద్యార్థులు పాల్గొని వేడుకని విజయవంతం చేశారు.

# పదవీ విరమణ చేస్తున్న అధికారులకు ఘనంగా వీడ్కోలు

**- టీజీఓ సంఘం ఆధ్వర్యంలో సన్మాన మహోత్సవం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు అధికారులు ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా బుధవారం వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, పదవీ విరమణ చేస్తున్న జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డీ రమేష్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జగన్నాథ చారీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన ఏ.పీ.ఓలు లక్ష్మారెడ్డి, పీ.వీ.రమణల ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. వారు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒకేసారి ఐదుగురు అధికారులు పదవీ విరమణ



చేస్తుండడం జిల్లా యంత్రాంగానికి ఎంతో లోటు అని అన్నారు. అయితే ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో ఎలాంటి రిమార్క్స్ లేకుండా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లేకుండా ఉద్యోగులు విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సి వస్తుందని అన్నారు. పదవీ విరమణ చేస్తున్న అధికారులు వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విరమణ పొందిన అధికారులు తమకు నచ్చిన వ్యాపకాన్ని ఎంచుకుని మానసిక ప్రశాంతతతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన జీవనం వెళ్లదీయాలని సూచించారు.అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ, రిటైర్ అవుతున్న ఐదుగురు అధికారులు కూడా ఎంతో సమర్ధవంతంగా సేవలు అందించారని ప్రశంసించారు. వారితో కలిసి పని చేసిన సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాగా, తమ ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి పదవీ విరమణ చేస్తున్న అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఆయా శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షు డు నరాల వెంకటరెడ్డి అన్నారు.




బుధవారం శుభం ఫంక్షన్ హాల్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి సంజయ్ కుమార్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని అధిగమించి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించుకున్నప్పుడే ప్రజలకు నిజమైన సేవ చేసిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంజయ్ కుమార్ అందరితో చనువుగా ఉంటూ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కింది స్థాయి ఉద్యోగుల తో సన్నిహితంగా ఉంటూ పనులు చేయించడంలో డిక్టేటర్ షిప్ కాకుండా సన్నిహితంగా మెదిలి పనులు చేయించుకునే వాడని అందుకే జిల్లాలోని పశుసంవర్ధక శాఖలో పనిచేసేప్రతి ఉద్యోగి పదవి విరమణ కార్యక్రమానికి హాజరుకావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ దంపతులను ఉద్యోగులు, టీఎన్జీవోస్, టీజీవోస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సంజయ్ కుమార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దయానంద్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి నాగరాజు, కోశాధికారి సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కోట్లాది విలుల చేసే సర్కార్ స్థలాన్ని కాపాడాలి

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ లోని వినాయక్ నగర్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనిలో కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్ని కాపాడాలని కాలనీ నివాసదారుల సంక్షేమ సంఘం డిమాండ్



చేసింది.ఈ మేరకు సంఘం అధ్యక్షులు దాసరి లక్ష్మి నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బాలసింగ్ నాయక్ చౌహన్,ఉపాధ్యక్షుడు కంచెట్టి లక్ష్మన్, సహాయ కార్యదర్శి రేకులపల్లి కమలాకర్ రెడ్డి,కోశాధికారి ఏనుగు హన్మంత్ రావు,సలహాదారు, ఇంజనీర్ ఎస్. శివలాల్ తదితరులు బుధవారం నాడు నుడ చైర్మన్ కేశ వేణు ను కలిసి ఫిర్యాదు చేశారు. వినాయక్ నగర్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ LIG ఇండ్లకు పక్కన 2500 గజాల విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకో వాలని కోరారు.. కాలనీ వాసుల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన 2500 గజాల స్థలంలో కొందరు ప్రవేట్ వ్యక్తులు కార్ గ్యారేజ్ అవసరాల కోసం వాడుకుంరున్నారని సంక్షేమ సంఘం నేతలు కేశ వేణు దృష్టికి తెచ్చారు..పార్క్ కోసం వినియోగించడానికి వీలుగా చెట్లు పెంచి ప్రజలకు అందుబాటులో తెచ్చే ప్రయత్నాలను ప్రయివేటు వ్యకులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.. ఖచ్చితమైన కొలతలు నిర్వహించి 2500 గజాల స్థలం చుట్టూ కంచె వేసి ప్రజల స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల చెర నుండి విడిపిం చాలను వారు నుడ చైర్మన్ ను కోరారు.కాలనీ సంక్షేమ సంఘం ఫిర్యాదుపై కేశ వేణు స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన నుడ చైర్మన్ హౌసింగ్ బోర్డు లో ఖాళీ స్టలంను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ప్రాంగణంలో అన్నదానం

**సూర్య ఇందూర్**

అన్నదానం మహాదానమని అన్ని దానాల్లో కన్నా అన్న దానం మిన్న అని నిజామాబాదు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. బుధవారం లయన్స్



క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో నిజామాబాదు రైల్వేస్టేషన్ ప్రాంగణంలో లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ జి. బాబు రావ్ జన్మదిన సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఏసీపీ మస్తాన్ అలీ ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరై మాట్లాడుతూ ఆకలి తో అలమటించే పేదలకు అన్నప్రసాద కార్యక్రమాలు కడుపు నింపుతా యన్నారు.లయన్స్ క్లబ్ లు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.లయన్స్ జోన్ చైర్మెన్ భూమన్న, లయ న్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి.రాఘు వేందర్,కోశాధికారి అంకం రాజేందర్, పూర్వాద్యక్షులుజి శివలింగం, గంగా దాస్,ఉపాద్యక్షులు రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డి పేట్**

మండలంలోని తాండూర్ కిచ్చన్నపేట ప్రాథమిక సహకార సంఘం సొసైటీలో 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగా రెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ



సిసి కెమెరాల వల్ల నేరాల నియంత్రనతో పాటూ ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు.అనంతరం సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ పాలకవర్గం స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆకిడి గంగారెడ్డి,ఉపాధ్యక్షులు మిద్దె బాబురావు,డైరెక్టర్లు జయరాజు,కిషన్ నాయక్, విజయ్ కుమార్,బన్సీ, హనుమ సొసైటీ సిబ్బంది మురళి సాయిలు రాములు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేసినందున పిఆర్టియు నాయకుల హర్షం

**సూర్య ఏర్గట్ల**

రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ కి సంబంధించిన బకాయిలు 2023, 24, 25 ఆర్థిక సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న జెడ్పి జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్ విడు దల చేయాలని ఆర్థిక శాఖకు,ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్,



దామోదర్ రెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ కాంటెస్ట్ కాండేట్ వంగ మహేందర్ రెడ్డి ప్రభుత్వంకు పలుసార్లు విన్నవి ంచడం వలన ఈరోజు పెండింగ్ లో ఉన్న బిల్స్ విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ పెండింగ్ బిల్లులు విడుదలకు కారకులైన నాయకులకు నిజాంబాద్ జిల్లా ఏర్గట్ల మండల పి ఆర్ టి యు టి.ఎస్ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో - అన్న దాన కార్యక్రమం

**సూర్య - మోపాల్**

అన్నదానం మహాధానమని అన్ని ధనల్లో కన్నా అన్నదానం మిన్న అని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ జి. బాబురావు జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ మస్తాన్అలీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆకలితో అలమటించే పేదలకు అన్న ప్రసాద కార్యక్రమాలు కడుపు నింపుతాయని, లయన్స్ క్లబ్ లు చేస్తున్న సేవ కార్యక్రమాలు ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సూశించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ ఛైర్మెన్ భూమన్న, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష, కార్యదర్సులు అబ్బాయి, లింబాద్రి,పీ. రాఘవేంద్ర రావు,కోశాధికారి అంకం రాజేందర్,పూర్వ అధ్యక్షులు శివలింగం, గంగదాస్, ఉపాధ్యక్షులు రవీందర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు తల్లిదండ్రుల మాటను గౌరవించాలి

## - ఏఎస్పీ చైతన్య రెడ్డి




**సూర్య- బిక్కనూర్**

నేటి యువతీ యువకులు తమ తల్లి దండ్రులను గౌరవించాలని అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విద్యాలయంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్యరెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్ట విరుద్ధమని,విద్యార్థినిలకు గృహ హింస చట్టాలు,ఫోక్సో చట్టాలు,సైబర్ నేరాల నివారణ,షి టీమ్స్,అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని,మహిళలు చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యానేరాలు,లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్, మాదాక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దని, సెల్ ఫోన్స్, యూట్యూబ్,ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్,సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సామాజిక అంశంలపై పోలీస్ కళాబృంద ఇంచార్జ్ రామంచ తిరుపతి, శేషారావు లు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీలత,ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పొలం బాట

## - టీజీఎన్పీడీసీఎల్ డిఈ విజయ సారథి

**సూర్య ఎల్లారెడ్డి**



టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ డిఈ విజయ సారథి ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట పట్టారు. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు, వెల్లుట్ల పేట గ్రామ రైతులతో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలోనే డిఈ విజయ సారథి మాట్లాడారు గ్రామాల్లో రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరించడానికి పొలం బాట అని అన్నారు,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటే కలిగే లాభాలపై అధికారులు రైతులకు వివరించారు. ట్రాన్స్ఫార్మర్ పైన ఉన్న లూస్ లైన్లను సరిచేసి, పోల్కూ పోల్ మధ్య వైర్లు తగలకుండా స్పేసర్స్ బిగించుట,. రైతులకు తడి చేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని, ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టర్స్ను పెట్టుకోవాలని తెలియజేసినట్లు వెల్లడించారు. విద్యుత్ లైన్ మెన్కూ చెప్పకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి మరమ్మతులు చెయ్యకూడదని రైతులకూ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి విద్యుత్ ఏడిఏ నాగేంద్ర ప్రసాద్, విద్యుత్ ఏఈ వెంకటస్వామి, లైన్మెన్ కాశిరాం, రవీందర్, అసిస్టెంట్ లైన్మెన్తో పాటు గ్రామంలోని రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైవర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య ఇందూర్**





నిజామాబాద్ నగర మున్సిపల్ డ్రైవర్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది లిఅధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉపాధ్యక్షుడు ఏక్ నాథ్ ప్రధాన కార్యదర్శి రవికిరణ్ కోశాధికారి వినోద్ కార్యదర్శి రమణారెడ్డిలి లను మున్సిపల్ డ్రైవర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది లిఅధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ డ్రైవర్స్ గత కొన్ని సంవత్సరాలుగా DRC లో మెకానిక్ షెడ్, ఇద్దరు మెకానిక్ ఒక ఎలక్ట్రిషన్ పంచారు షెడ్డు హెయిర్ కంప్రెసర్ వెహికల్ రిపేరింగ్ కి సంబంధించి చిన్న చితక రిపేర్ వచ్చిన షో రూమ్ కి వెళ్లి 15 రోజులు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది కనుక DRC లో మనం మన వెహికల్ కు సంబంధించి రిపేరింగ్ అయ్యేలా చేసుకుందా మని దీనిపై పోరాడదాం అని ఆయన అన్నారు రివర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవి కిరణ్ మాట్లాడుతూ వెహికల్ రిపేర్ అయితే దాని అప్రూవల్ కోసం ఆఫీస్ చుట్టూ డ్రైవర్ చేయవలసిన పరిస్థితి వెహికల్ ఆడ్ ఇన్చార్జి లేదా సంబంధిత జవాన్ వెహికల్ అప్రూవల్ చేయించి ఇవ్వాలి కానీ వారు వెళ్లక డ్రైవర్లపై ఈ పనిని సవువు కాదని అన్నారు అలాగే గత సంవత్సరం డిసెంబర్లో ఐడి కార్డ్ గురించి ఫొటోస్ ఆధార్ కార్డ్స్ అన్ని తీసుకొని ఇప్పటివరకు కూడా ఇవ్వకపోవడం వర్షా వచ్చి ఎన్ని రోజులైనా డ్రైవర్స్కి లోడర్లకి రైన్ కోర్స్ గత సంవత్సరం కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం నుండి రావాల్సిన వన్నీ మనం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలి అని అన్నారు.

# తాండూర్ సొసైటీలో సీసీ కెమెరాలు ఏర్పాటు

## - ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఆంగ్ల బోదన అందించాలి

## - కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శోభారాణి

**సూర్య,లింగంపేట్**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఆంగ్ల బోదన అందించాలని కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శోభారాణి ఉపాధ్యాయులకు సూచించారు.లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కాంప్లెక్స్లో బుదవారం మండలం లో ఉన్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాష పట్ల ఉన్న భయాన్ని తొలగించి గుణాత్మకమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల బోధన విద్యార్థులకు అందించుటకు ఉపాధ్యా యులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలల వారిగా లీప్ ప్రోగ్రాం విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఐఎఫ్పి ప్లాట్ ఫైనల్ బోర్డ్ డిజిటల్ తో విద్యార్థుల అభ్యాసన ఆసక్తి పెంచాలని సమయానుకు అనుగుణంగా పాఠ్యాంశాల్ని పూర్తి చేయాలని సూచించారు. టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి తరగతిగది ఆహ్లాదకరంగా ఉంచి డిజిటల్ క్లాసులు నిర్వహించాలన్నారు.ఇంగ్లీష్ ఆర్పీ శివరంజని, ఉపాధ్యాయులు గంగాధర్, నాగరాజు,అపర్ణ, మోహన్,శైలజ, దత్తుభాబ్ రజిత,బాలు, నారాయణ రావు,సిఆర్పి సత్యనారాయణ,వివిధ పాఠశాలల రూపాయలు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య -బాన్సువాడ రూరల్**




లయన్స్ క్లబ్ ఆఫ్ బాన్సువాడ ఆధ్వర్యంలో బాన్సువాడ శ్రీ రామకాలనీలోని రామ మందిరంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని 200ల మందికి అన్నదాన వితరణగావించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అధ్యక్షులు బెజగం వెంకట రమణ టీచర్ మాట్లాడుతూ, అన్నవితరణ పుణ్యకార్యమని, ధనికులకైనా, పేదవాళ్ళకైనా ఆకలి ఒకటేనన్నారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, లైన్ బాబురావు జన్మదిన సందర్భంగా పలువురికి అన్నదానం చేయాలని ఈ కార్యక్రమం చేపట్టిన తెలిపారు. కార్యక్రమంలో లైన్స్ సభ్యులు ఎం.ఏ.ఖలీద్,కోశాధికారి విశ్వేశ్వర్, అడ్వకేట్ లక్ష్మారెడ్డి,డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి,కాచం,శ్రీనివాస్,సిద్ధిప్రకాశ్,నక్కప్రవీన్, రామ మందిరం అధ్యక్షులు మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది అవార్డు గ్రహీతలకు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి, నర్మాలకు చెందినబొంగు మల్లేశం యాదవ్ లు ఇద్దరు పాత్రికేయ మిత్రులు ఇటీవల హైదరాబాద్ త్యాగరాయ గాన కళ వేదికలో తెలుగు వెలుగు మహానంది అవార్డులను స్వీకరించిన సందర్భంగా మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో అధునాతన పాటిస్తూ మల్లేశం యాదవ్, వడ్రంగి కళ్ళ నైపుణ్యంలో రాణిస్తున్న సంతోష్ చారి లను వీరికి శాలువాలతో పాత్రికేయులు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్, ఐజెయు అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్, 143 అధ్యక్షుడు అబ్దుల్ రహీం తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్ చెక్కు ను అందజేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన పంతెంగి లక్ష్మీకి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్ ను జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, నాయకులు హన్మండ్ల మహేష్,మోర వెంకటేశ్వర్లు, సాగర్ రావు,సత్యం రావు,రాజి రెడ్డి,సాయి రెడ్డి, బక్కన్న, నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య బోయినిపల్లి**



మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అతికం లచ్చయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై, బుధవారం పరమాపదించగా వారి అంతక్రియలకు హాజరై,పాడే మోసారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సనూభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొండయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జూ, మాజీ సర్పంచ్ చిందం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ ముగ్దం కవిత-రవి, బీసీ,ఎస్సి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, కన్నం సాగర్,యువజన అధ్యక్షులు భూం రెడ్డి, మాజీ సర్పంచ్, నాగుల శ్రీనివాస్ పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టల పై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలి

**సూర్య ఎలిగేడు**



చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని తహసీల్దార్ యాకన్నా అన్నారు. మండలంలోని శివ పల్లి గ్రామంలో బుధవారం నిర్వ హించిన సివిల్ రైట్స్డేలో ఆయన పాల్గోని మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనా పై అరా తీశారు. ఈ సమావేశంలో, ఎస్సి వెల్ఫేర్ అది, కారి అంజయ్య, గిర్దవర్ చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్లు, పోలీసు సిబ్బంది, అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

**సూర్య,కోనరావుపేట**

పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు - రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్నిలో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను విద్యార్థిని తల్లి దండ్రులు వేడుకున్నారు.